


కావలిలో అభయ - భవిత ఆత్మరక్షణ గోడ పత్రికల ఆవిష్కరణ

అభయ భవిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు స్వామి బాలచంద్ర రూపొందించిన అభయ - భవిత ఆత్మరక్షణ గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం కావలిలో జరిగింది.

జీవితం మనదే... జీవమూ మనదే! అనే నినాదంతో మహిళలు పాటించాల్సిన 10 ఆత్మరక్షణ సూత్రాలను వివరించే ఈ పోస్టర్లను కావలి ఆర్.డి.ఓ మరియు పట్టణ సి.ఐ శుక్రవారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్ బీ మాట్లాడుతూ, విద్యార్థినులు, మహిళలకు లైంగిక వేధింపులు, చట్టాలు, స్వీయ రక్షణపై అవగాహన కల్పించడం అనే లక్ష్యంతో అభయ ఫౌండేషన్ దేశ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి పాఠశాల, కళాశాలలో నిర్వహించాలని ఆమె కోరారు. - భవిత బృందం.